**రైల్వే బడ్జెట్టు పై శ్రీ బల్బీర్ పుంజ్ గారి ప్రసంగం:**

# పత్రికా ప్రకటన

భారత రైల్వే యొక్క ఉన్నత నిర్వహణాదికారం, ఆర్ధిక వ్యవహారాలను రెండు భాగాలుగా విభజించాలని బీజేపి సీనియర్ నేత శ్రీ బల్బీర్ పుంజ్ కోరుతూ ఇలా అన్నారు, ఒక భాగం పూర్తిగా వ్యాపార రీత్యా పనిచేయాలి, మరొకటి దేశ సామాజిక, జాతీయ, వ్యూహాత్మక చింతనల కనుగుణంగా పనిచేయాలి.

సామాజిక, వ్యూహాత్మక అవసరాలకు చేపట్టే రైల్వే ప్రాజెక్టులకు జెనరల్ బడ్జెట్టు ద్వారా కేటాయింపులు చేయాలి, అని శ్రీ పుంజ్, రైల్వే బడ్జెట్టుపై రాజ్య సభలో ఈ రోజు జరిగిన చర్చలో పాల్గొంటూ, చెప్పారు. చైనా తమ రైలు వలయాన్ని చివరి మైలు వరకు, అంటే భారత‌చైనా సరిహద్దు వరకూ పొడిగిస్తే, భారత దేశంలో సరిహద్దు ప్రాంతాలు ఎందుకని ఇప్పటికీ రైలు సంబంధాలు లేకుండా ఉన్నాయి, అని శ్రీ పుంజ్ గారు ప్రశ్నించారు.

ఈ ప్రాంతాల్లో రైలు సదుపాయాలు అందుబాటులో లేనందున అవి ఆర్ధికంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఆర్ధికాభివృద్ధి యొక్క ఫలితాలు పూర్తి స్థాయిలో దక్కలేదు. దానివలన వారు దేశంనుండి దూరంచేయబడ్డట్టు ఉన్నది. భారత, చైనాల మధ్య విరోధం పెరిగినపుడు చైనా తమ యుద్ధసరఫరాలను సరిహద్దు వరకు రైలు మార్గం ద్వారా చేర్చగలిగితే, మన సైన్యం నష్టదాయక పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది.
కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం, వచ్చే ఐదేండ్లు జనరల్ బడ్జెట్టు ద్వారా కేటాయింపులు చేసి, అన్నీ దూర ప్రాంతాలనూ ఇతర ప్రాంతాలతో కలిపే ప్రయత్నం చేయాలి, అని బల్బీర్ పుంజ్ గారు కోరారు.

రైలు వ్యవస్థను తిరిగి పట్టాలపై పెట్టేందుకు యు.పి.ఏ. ప్రభుత్వానికి ఈ రైలు బడ్జెట్టు ఒక అవకాశాన్ని ఇచ్చింది, కానీ దురదృష్టం ఏమిటంటే ఆ అవకాశాన్ని జారవిడిచింది. అతుకుల బొంత తో సమానమైన రైల్వే బడ్జేట్టును ప్రవేశ పెట్టారని, రైలు శాఖా మంత్రిని తూలనాడుతూ రైలు శాఖా మంత్రికి ముందు చూపు లేదని, వారికి రైల్వే వ్యవస్థను బలోపేతం చేయడానికి సిద్ధంగా లేరని, శ్రీ పుంజ్ గారు అన్నారు.

యు.పి.ఎ‌1, 2 ల కాలములో ప్రవేశ పెట్టిన రైలు బడ్జెట్టులో మూడు అంశాలు అన్నింటిలో ఉన్నాయి, అన్నారాయన.

ఈ అంశాన్ని వివరిస్తూ, వాటికి ఉదాహరణలను ఇస్తూ శ్రీ పుంజ్ గారు ఇలాఅన్నారు, అన్నీ రైల్వే బడ్జెట్టులూ హామీల వర్షం కురిపిస్తాయి, రెండవది, ప్రతి బడ్జెట్టు కూడా క్రొత్త సంస్థలను, క్రొత్త ప్రాజెక్టులను ప్రారంభిస్తుంది. మూడవది, బడ్జెట్టు ప్రసంగంలో వరుసగా మంత్రులుగా వ్యవరించిన వారు వారి బడ్జెట్టు ప్రసంగాల్లో వారు గతములో ఇచ్చిన హామీలను గురించిగానీ, ప్రతిపాదనల గురించిగానీ ప్రస్తావించే అలవాటేలేదు.

రైల్వే మంత్రి అతని ముందు ఆ స్థానములో ఉండిన వ్యక్తి ప్రకటించిన ఐదు పథకాలను తమ పదకాలుగా చెప్పకొంటున్నారని శ్రీ పుంజ్ ఆరోపించారు.

- టిక్కెట్లు కొనేవారికి ఇంటర్నెట్ సదుపాయం యెక్క పనివేళలను పొడిగించడం అనేది శ్రీమతి మమతా బెనర్జీ జూన్ 2010లో ప్రకటించినది.
- మొబైలు ఫోన్ల ద్వారా టిక్కెట్లను కొనగలిగిన సదుపాయాన్ని 2008-09లో శ్రీ లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు.
- రిజర్వేషన్ స్థాయిని ఎస్.ఎం.ఎస్. ద్వారా కోడు□139 కు ఫోను చేసి తెలుసుకొనే సదుపాయాన్ని శ్రీ మమతా బెనర్జీ 2009-10లో ప్రకటించింది.
- ముందుతరం ఇ□టికెట్ల వ్యవస్థకు కేటాయింపులను 2012-13లో శ్రీ ముకుల్ రాయ్ గారు చేసారు.
- రైళ్ళలో ప్రయాణీకులకోసం ఎలక్ట్రానిక్ ప్రదర్శన బోర్డులను 2008-09లో శ్రీ లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు.

డిప్రిసిఏషణ్ రిజర్వు ఫండ్ (డి.ఆర్.ఎఫ్.) ను తగ్గించడం వలన రైల్వే యెక్క సేవల ప్రమాణాలు, ప్రయాణీకుల రక్షణ, దెబ్బతింటాయని శ్రీ పుంజ్ గారు అన్నారు.

డి.ఆర్.ఎఫ్.కు చేసే కేటాయింపులను పాత వంతెనలను, పట్టాలను, యంత్రాలను పునరుద్ధరించడానికి వాడుతారు. సిగ్నల్, సమాచార వలయానికి కేటాయింపుల్లో రూ. 953 కోట్ల కోత పెట్టారు. పట్టాలను పునరుద్ధరించడానికి చేసిన కేటాయింపులలో రూ. 661 కోట్లు తగ్గాయి, వంతెనల మరమ్మత్తులకు రూ. 124 కోట్లు తగ్గాయి. అన్నీ కేటాయింపుల్లో తగ్గింపులు రైల్వే వలయ, ప్రయాణీకుల భద్రతను వ్యతిరేకంగా ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు.

అలహాబాదు రైల్వే స్టేషనులో కుంభమేళా తీర్థయాత్రీకులు మరణించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, శ్రీ పుంజ్ ఆ సంఘటనకు బాధ్యత రైల్వే సంస్థదేనని, అది అనుకోకుండా జరిగిన సంఘటన కాదనీ, అది హత్య అనీ వర్ణించారు.
కుంభ మేళాకి ముందు, ఈ సంఘటన జరిగే ముందు రైల్వే మంత్రి అలహాబాదుకు వెళ్లి అక్కడ అందుబాటులో ఉన్న సదుపాయాలను పర్యవేక్షించారా లేదా, అని శ్రీ పుంజ్ గారు ప్రశ్నించారు. ఒక వేళ మంత్రిగారు అది చేయకుంటే, ఎందుకు చేయలేదు, అని ఆయన అడిగారు.

రైల్వే యొక్క ఆర్థిక పరిస్తితులను పరిశీలిస్తూ, వస్తువుల రవాణా చార్జీలను 5.8 శాతం పెచడాన్ని ఖండించారు. రైల్వే శాఖ వస్తువుల రవాణా చార్జీలను 2001 నుండి 450 సార్లు పెంచినట్టు చెప్పారు. 2001లో రైల్వే కి దేశంలోని మొత్తం వస్తు రవాణాలో 60 శాతం భాగం ఉండేది. అది ఇప్పుడు 30 శాతానికి పడిపోయింది. వస్తువుల రవాణా చార్జీలను పెంచడం అనేది దేశంలో ధరల పెరుగుదలకు దారి తీస్తుంది. దానివలన స్టీలు, బొగ్గు, సిమెంటు, ఉప్పు లాంటి వాటి ధరలు ఇంకా పెరుగుతాయి.

భారత దేశంలో స్వాతంత్ర్యం వచ్చినపుడు 53,000 కె.మీ. ల రైలు పట్టాలు ఉండేవి. గత 65 ఏండ్లలో 13000 కె.మీ. ల రైలు పట్టాలను చేర్చడం జరిగింది, అంటే సంవత్సరానికి 200 కె.మీ. లు మాత్రమే. ఇదే కాలంలో చైనా 70,000 కె.మీ. లను చేర్చింది.

***